

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 129 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 5 మార్చి 2025 | వెల : 4/-

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి..

# సుప్రీం నోటీసులు

ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశం

తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా




**ఢిల్లీ:**

నేడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిగింది. బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపుల అంశంపై మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25 కి వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం జరిగిన - మిగతా3లో



## విశ్వసనీయ భాగస్వామిగా భారత్

- 'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది
- మీ అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం
- ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా
- ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ

### రాష్ట్ర ప్రయోజనాలను

# కాపాడాలి

- తెలంగాణ రేషన్ కోటా పెంచండి:
- కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- 2014-15కి గాను సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయాలి
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యం బకాయిలు రూ.343.27 కోట్లు విడుదల చేయండి
- సిఎంఆర్ డెలివరీ గడువును పొడిగించాలి
- కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ/ హైదరాబాద్**

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును - మిగతా3లో



## ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు

- ట్రంప్ సుంకాల దెబ్బకు కుదేలయిన అమెరికా మార్కెట్లు
- ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే.
- ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం

# ప్రక్షాళన మొదలు

- ఆ నేతలకు మీనాక్షి నటరాజన్ వార్నింగ్
- నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష
- పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి..
- ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు.



**హైదరాబాద్**

సోషల్ మీడియా వేదికగా సొంత పార్టీ నేతలు విమర్శించుకోవద్దని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. ఆమె నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చేపట్టారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదంటూ మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి.. నియోజకవర్గ ఇంఛార్జ్‌లు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇంఛార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు. పటాన్ చెరువులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారన్న కాట శ్రీనివాస్ గౌడ్.. సమస్య పరిష్కారం కోసం కమిటీ వేసినా.. ఇప్పటి వరకు రిపోర్ట్ ఇవ్వలేదంటూ ఫిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలంటూ ఇంఛార్జ్‌ని - మిగతా3లో



### ఎకో టూరిజం పెద్ద ఎత్తున

# అభివృద్ధి చేయాలి

- సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు
- ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
- శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
- టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
- పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి
- గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
- పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా



## పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు

- మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం
- పాలిచ్చే తల్లులుకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలి
- అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దు

# బీజేపీ ప్రభుత్వం మోసం

### ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మే కుట్ర

### ఆదిలాబాద్ ఆయువుపట్టను బీజేపీ అమ్మేస్తుంది- కేటీఆర్

### సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారు

### మోడీ తలుచుకుంటే ఆదిలాబాద్ సిసిఐ తెరుచుకోదా?



**హైదరాబాద్**

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధం కావడం దుర్మార్గమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని విమర్శించారు. "బీజేపీ అంటే నమ్మకం కాదు... అమ్మకం" అని ఆరోపించారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. సిసిఐ కి చెందిన ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్క కట్టి ఆన్‌లైన్‌లో - మిగతా3లో

# వంద శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యం..







**పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తే.!**
**పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలి..**
**టాప్ డిఫాల్టర్లపై డిస్ట్రెస్ వారెంట్లు జారీ చేస్తాం..**
**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె. రవికుమార్**

**రాజేంద్రనగర్,మార్చి 04** ఆస్థి పన్ను లక్ష్య సాధనకు,రాబోయే ఆర్థిక సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని,పన్ను ఎగవేతదారుల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ కె.రవి కుమార్ అన్నారు.మంగళవారం డిప్యూటీ కమీషనర్ డాక్టర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం తో డీసీ ఛాంబర్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...టాప్ డిఫాల్టర్లపై డిస్ట్రెస్ వారెంట్లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించకపోతే, డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి,ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇంతవరకు టాక్స్ కట్టని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు.నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్,వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని,పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస, నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90 శాతం మాఫీ ఉండకపోవచ్చని, కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్నీత గడువులో చెల్లించి మహా నగర్ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు. ప్రజలు తమ ఆస్థి పన్ను ఆన్లైన్ ద్వారా,మీసేవ కేంద్రాలు,బిల్ కలెక్టర్ వద్ద చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జయప్రకాష్ ,టాక్స్ ఇన్స్పెక్టర్ లు మహేందర్ గౌడ్, యాదయ్య, రిజ్వాన్, జగన్,షహీద్,బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు..






**మందమర్రి,మార్చి 04 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మంగళవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమానికి జి.స్వరూప రాణి దేవేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలందరికీ ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్లాస్ బాల్,బాల్ స్ట్రా, గ్లాస్ ఆన్ హెడ్,బాంబ్ ఇన్ బ్లాస్ట్ పోటీలను నిర్వహించగా మందమర్రి ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు,సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇట్టి క్రీడల్లో గెలుపొందిన మహిళలకు 8వ తారీఖు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు,బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని సేవాసమితి కోఆర్డినేటింగ్ అధికారి ఎండి ఆసిఫ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్, సేవాసమితి కోఆర్డినేటింగ్ అధికారి ఎండి ఆసిఫ్ (డివైపిఎం), మహిళా ఉద్యోగులు,చుట్టుపక్క పరిసర ప్రాంత ప్రజలు,సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్

**జైపూర్ :** రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళు ంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత



ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**బండ్లగూడ,మార్చి 04** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయికాలనీ,ప్రభుత్వ పాఠశాల,రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్,రాధారియాలిటీ,వివేకానందకాలనీ, యాదాద్రి కాలనీ,ఓంనగర్,ఎస్ఎం ఎంక్లేవ్ 1,2,సిఎల్ విల్లాస్,కీర్తి విల్లాస్,డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు ఆర్ వి నిర్మాణ్,ట్రంప్ విల్ల,సాయిబాబాకాలనీ, డిఫెన్స్ కాలనీ,రామ్ కి విల్లా,ఖాదర్ ఎన్నారై,ఎల్వి ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు కేటిటికాలనీ,శ్రీబాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర,గిరిదారి,గిరిదారి విష్టా,దర్గా కలిస్తాన్, ఎల్వీ ప్రసాద్,కీర్తి విల్లాస్,నమః,మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యార్డ్స్,60 యాడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్ సెక్షన్ లో..**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.మల్కారం,నానాజీ పూర్, రామంజపూర్ విద్యుత్ ఫీడర్ల పరిధిలో మల్కారం, నానాజీపూర్,రాయన్నగూడ,కవేలిగూడ,బోటిగూడ, రామంజపూర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై కారు దగ్ధం



**రాజేంద్రనగర్,మార్చి 04** రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వేపై కారు దగ్ధమైంది. ఓ డ్రైవర్ మెహదిపట్నం నుంచి శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తుండగా పిల్లర్ నెంబర్ 211 వద్ద కారులో మంటలు చెలరేగాయి.ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాళ్లు అప్రమత్తమై కారులో ఉన్న డ్రైవర్ ను కాపాడారు.వెంటనే వంద కు దయచేసి సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. కారు ముందు భాగం పూర్తిగా దగ్ధమైంది. కాగా ఈ ప్రమాదం నుంచి కారు నడుపుతున్న డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.

## ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలి..

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,మార్చి 04** ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాసి మంచి మార్కులు సాధించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.ఈ మేరకు ఇంటర్ విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు.పరీక్ష రాసే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని,ఆనందంగా పరీక్షలు రాయాలని తెలిపారు.ఆందోళన చెందితే చదివిన అంశాలు మార్చిపోతారని,కావున ధైర్యంగా ఉండి చదివిన పాఠాలను మననం చేసుకోవాలన్నారు. ఏదైనా ఒక్క పరీక్ష బాగా రాయకున్నా,మరో పరీక్షకు సన్నద్ధం కావాలని,బాధపడొద్దన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని పరీక్షకు వెళ్లే ముందు మంచినీరు,మజ్జిగ,నిమ్మరసం తాగాలన్నారు.నిద్రాహారాలు మాని రాత్రి మొత్తం చదివి అనారోగ్యం పాలుకావొద్దన్నారు.వేళకు తినాలని,వేళకు నిద్రపోవాలన్నారు. సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని రిలాక్స్ గా ఉండాలన్నారు.పేపర్ ఇవ్వగానే ఒక్కసారి మొత్తం చదవాలని,తల్లిదండ్రులు సైతం మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా పరీక్షా కాలంలో పిల్లలకు ధైర్యం ఇవ్వాలన్నారు.పౌష్టికాహారం,నీరు,ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులు లేకుండా సమయానికి అందేలా చూడాలన్నారు.పరీక్ష కాలంలో బయటి ఆహార పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు.పరీక్షకు ముందు రోజు పెన్నులు,హాల్ టికెట్,అవసరమైన పరికరాలు సిద్ధం చేసుకోవాలన్నారు.పరీక్ష నియమం ప్రకారం డ్రెస్ కోడ్ పాటించాలని,ఎలక్ట్రానిక్ వస్తువులను హాల్లోకి తీసుకుపోవద్దన్నారు.ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు.

# ఐపీఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు..





**అభిమానులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు..**
**టిక్కెట్ల విక్రయంలో పారదర్శకత పాటించాలని ఆదేశం..**
**హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు..**

**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** ఐపీఎల్-18వ సీజనకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు వెల్లడించారు.మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యంతో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ...ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ఆర్‌హెచ్ సిబ్బందిని ఆదేశించారు. గత ఏడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని సూచించారు.టిక్కెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలని, స్టేడియంలో విక్రయించే ఆహార పదర్థాలు నాణ్యత బాగుండాలని,అధిక రేట్లకు విక్రయించవద్దని చెప్పారు.అనంతరం డ్రెసింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో జరుగుతున్న పనులను ఉపాధ్యక్షుడు దల్జిత సింగ్,సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్,కౌన్సిలర్ సునీల్ కుమార్ తో కలిసి జగన్ మోహన్ రావు పర్యవేక్షించారు.ఈ సమావేశంలో బీసీసీఐ నుంచి వైభవ్,యువరాజ్, హెచ్‌సీఏ సీఈఓ సునీల్, ఎస్ఆర్‌హెచ్ నుంచి శరవణన్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే నూతన రకాలతో వరి సాగులో 50 శాతం యూరియా వాడకం తగ్గే అవకాశం

**ఇరి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ కోహ్లీ**

**రాజేంద్రనగర్,మార్చి 04** ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ(ఇరి)లో పనిచేస్తున్న ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త,ఆ సంస్థ పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అజయ్ కోహ్లీ రాజేంద్రనగర్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన "భవిష్యత్తు బాగు కోసం వరి పరిశోధన" అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆహ్వానం మేరకు ఫిలిప్పీన్స్ నుండి వచ్చిన ఆయన మంగళవారం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను,పరిశోధనా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ అజయ్ కోహ్లీ ప్రసంగించారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ రూపొందించిన వరి రకాలతో ఆసియా ఖండంలో ఆహార భద్రత సాధ్యం అయిందని,అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ నుండి విడుదలైన ఐఆర్ -8,ఐ ఆర్ 64 రకాలు అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తూ చేస్తున్నారు. తద్వారా భారత దేశంలో వరి దిగుబడి,ఉత్పత్తి గణనీయంగా పెరిగాయని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వరి పరిశోధనా సంస్థను ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ సంస్థలను ఆయన సందర్శించి శాస్త్రవేత్తలతో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వరి పరిశోధన గురించి చర్చించారు.ఇక్కడ జరుగుతున్న పరిశోధనల పట్ల శాస్త్రవేత్తలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ సంస్థను ఆధునికరించాల్సిన అవసరం ఉందని అధికారులకు ఆయన సలహా ఇచ్చారు.రానున్న సంవత్సరాలలో వరి పరిశోధనలో గొప్ప విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే విధంగా నూతన వరి రకాలను అభివృద్ధి చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు.ప్రస్తుతం వరిలో వాడుతున్న నత్రజనిని సగానికి సగం తగ్గించి దిగుబడులలో ఏమాత్రం తేడా రాకుండా పరిశోధనల ద్వారా ఈ నూతన వరి రకాలు అందుబాటులోకి వస్తే వరిలో యూరియా వినియోగం తగ్గడంతో పాటు భూమి నాణ్యత పెరుగు మెరుగుపడి, మానవుని ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ సందర్భంగా వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అవార్డు గ్రహీత డాక్టర్ సమరెండు మహంతి మాట్లాడుతూ...ఆగ్నేయ ఆసియా దేశాల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో వరి రకాల సాగును ప్రోత్సహించాలని,తద్వారా రైతుల ఆదాయంతో పాటు ఎగుమతులకు కూడా ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అన్నారు. అధునాతన రైస్ మిల్స్ స్థాపించి మిల్లర్స్ కు తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా రైతులకు ఆదాయం లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ వరి పరిశోధనా సంస్థ సంచాలకులు డాక్టర్ మీనాక్షి సుందరం,వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, పరిశోధనా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆ తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్యతో కలిసి డాక్టర్ అజయ్ కోహ్లీ డాక్టర్ సమరెండు మహంతి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావును సచివాలయంలో కలుసుకున్నారు.





# సింగరేణి పాఠశాల వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

## - సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్

**మందమర్రి,మార్చి04(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలో సింగరేణి ఉన్నత పాఠశాల స్థాపించి యాభై సంవత్సరాలు పూర్తవుతున్న శుభ సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి (కొత్తగూడెం) ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ కోరారు.మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమానికి నాంది పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టణంలో సింగరేణి పాఠశాల ప్రారంభమై యాభై సంవత్సరాలు పూర్తవుతుండడంతో ఈ సంవత్సరం జూన్ మాసంలో పాఠశాల ఆవరణలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని,పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.వజ్రోత్సవ వేడుకలకు సింగరేణి సి అండ్ బలరాం నాయక్ తో పాటు సింగరేణి ఉన్నతాధికారులు హాజరవుతున్నారని తెలిపారు.పాఠశాలలో నాటి నుంచి నేటి వరకు సుమారు 50 వేల మంది విద్యార్థులకు విద్యనందించి చదువుల తల్లిగా సరస్వతి దేవాలయంగా పాఠశాల బాసిల్లుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా వారికి క్రీడలు,అథ్లెటిక్స్, మ్యూజిక్, ఎన్సిసి,స్కౌట్స్ అండ్ గైడ్స్ లో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని,విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించే లక్ష్యంతో యోగా మెడిటేషన్ వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.సింగరేణి పాఠశాలల బలోపేతానికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు. అట్టహాసంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ప్రస్తుత పూర్వ ఉపాధ్యాయులను, విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహస్వామి, శ్రీరాంపూర్ సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్



**శివంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘా సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఇందులో భాగంగా ప్రజా పాలన పాటల నిరాజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి,బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది.అలాగే ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరి గింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అక్క,మోత్కుపల్లి నర్సింలు, జేరిపోతుల పరుశురాములు,జయరాజన్న,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**శివంపేట,మార్చి 04 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట్ మండలలోని పిల్లుట్ల గ్రామానికి ఎన్నో రోజులు సేవ చేసినటువంటి పారిశుద్ధ కార్మికురాలు రెడ్డిపల్లి రామమ్మ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన జోగు రాములు మృతి చెందింది.పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ మృతి చెందిన రెడ్డిపల్లి రామమ్మ కుటుంబానికి రూ.5 వేలు,ఫీల్డ్ అసిస్టెంట్ రాములు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రామగౌడ్,బండారి కిష్టయ్య,గులేయగారి కిష్టయ్య,బొబ్బిరి శ్రీను,కొత్తపల్లి నాగేష్ ,పెద్దపులి సతీష్ ,దినేష్ రెడ్డి,గొల్ల స్వామి,సంద్ర విష్ణు,బవిన్ రెడ్డి ,పిల్లి ప్రవీణ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం హర్షణీయం..

**బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య**



**రాజేంద్రనగర్,మార్చి 04** భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం గొప్ప విషయమని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య అన్నారు.ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి గెలవడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రజలు మెల్లిగా బీజేపీ వైపు చూస్తున్నారన్నారు.రాష్ట్రంలో పాలన గాడి తప్పిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్,జయానంద రెడ్డి,జగన్,రాజు పైల్వాన్,వెంకట్ రెడ్డి,అనురాధ,అమృత,శశికాంత్ శర్మ,జిత్తుసింగ్,బి సతీష్,విజయ, స్వామి,సందీప్,ఎస్ శ్రీను,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవహారల ఇంచార్జి మీనాక్షి నటరాజ్ తో ఉప్పల్ నేతల సమావేశం..



**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షత న కీలక సమావేశం జరిగింది.రాబోయే గ్రేటర్ ఎన్నికలు, ఉప్పల్ నియోజకవర్గంలో అమలవుతున్న కార్యక్రమాలు,పార్టీ పరంగా...ప్రభుత్వం అండతో చేస్తున్న కార్యక్రమాలు వివరించటం జరిగింది.10 ఏండ్లు పార్టీ జెండా మోసిన వారిని గుర్తించి, పదవులు ఇవ్వటం..ప్రాధాన్యత ఇస్తూ..ముందుకు సాగాల్సిన పరిస్థితి నటరాజన్ వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో..పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు అండతో ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి,మాజీ మేయర్ బొంతు రాంమోహన్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కౌన్సిలర్ రాజేందర్ పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలి...







**మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 04** విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.మంగళవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మహావీర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ లో భాగంగా కాలేజీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...వివిధ కాలేజీ నుంచి వచ్చి ఇక్కడ వివిధ ఆటల పోటీలలో పాల్గొంటున్న విద్యార్థి విద్యార్థులు అందరికీ స్వాగతిస్తూ ఇంత మంచి కార్యాన్ని నిర్వహిస్తున్న మహావీర్ యాజమాన్యాన్ని అభినందిస్తూ మరొకసారి గెలుపు ఓటమితో కూడిన స్ఫూర్తితో ముందుకు వచ్చిన విద్యార్థులకు యువకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో




ముఖ్య నాయకులు కాలేజీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, డైరెక్టర్ సైదయ్య,మల్లికార్జున్,శ్రీకాంత్ రెడ్డి,పాండు,పలు ధనుంజయ,చైర్మన్ జయలక్ష్మి, ప్రిన్సిపల్ ఉషాశ్రీ,ఫిజికల్ కాలేజీలో నుంచి విచ్చేసిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం..





**యువత రాజకీయాల్లోకి రావాలి..**

**యువతకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం..**

**రాజేంద్రనగర్ ఇంచార్జ్ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 04** క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం కలుగుతుందని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ ఇంచార్జ్ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి అన్నారు.పీకేఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ,నోముల రాము యాదవ్,సోమా శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులతో కలిసి బ్యాటింగ్ చేస్తూ..కాసేపు వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి.కార్తీక్ రెడ్డి విన్నర్,రన్నర్ లకు కప్పులను అందజేశారు.ముందుగా కాటేదాన్ 11 కెప్టెన్ సంతోష్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 20 ఓవర్ లలో 179 చేయగా జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్ 20 ఓవర్లలో 179 చేయగా సూపర్ ఓవర్లలో జై హనుమాన్ 11.6 బంతులలో 17 పరుగులు చేయగా కాటేదాన్ 11.6 బంతుల్లో 6.పరుగులకే పరిమితమై చేతులెత్తేయడంతో ఈ మ్యాచ్ విన్నర్ జై హనుమాన్ 11 టీం కెప్టెన్ నోముల సతీష్ ను విన్నర్ గా ప్రకటించారు.రన్నర్ గా కాటేదాన్ 11 టీం కెప్టెన్ సంతోష్ ప్రకటించడం జరిగిందన్నారు. విజేతగా నోముల సతీష్ ను రన్నర్ గా సంతోష్ ను ప్రకటించి వారికి కప్పులు అందించారు.ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ. ఇలాగే యువత అన్ని విభాగాల్లో అన్ని ఆట పోటీల్లో చురుగ్గా పాల్గొని ఆటలే కాకుండా రాజకీయాల్లో కూడా ధైర్యంగా ముందుకు రావాలని, రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు,యువతకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానని,ధైర్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని యువతను కోరారు.పోటీలు క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయని పేర్కొన్నారు. ఆటలు స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాలని ఆయన కోరారు. యువకులు క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి క్రీడలో యువత తన నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. ఆటలు యువతకు మానసిక ఉల్లాసం



ఇస్తుందన్నారు.మ్యాచ్ నిర్వహించిన వారిని అదేవిధంగా జై హనుమాన్ 11 టీంను కాటేదాన్ 11 టీంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ కెప్టెన్లు శివ పవన్ లతో పాటు అక్కెం రాఘవేంద్ర యాదవ్,మైసిరెడ్డి,గుమ్మడి కుమార్,రాజు,అరుణ్ ముదిరాజ్, సురేష్, వెంకటరమణ, భాస్కర్,మల్లేష్ యాదవ్,రామకృష్ణ, అనిల్,సునీల్,సింహాద్రి క్రికెట్ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మెల్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..

**ఆవిష్కరణలతో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి..**

**ఫాదర్ జెవిఆర్ రెక్స్ జే**



**మందమర్రి ,మార్చి 04 (సూర్యరేఖ)** భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేసి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కార్మెల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు డాక్టర్ జెవిఆర్ రెక్స్ జే అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కార్మెల్ పాఠశాల ప్రాంగణంలో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ రంగోలి కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు పాల్గొని భౌతిక రసాయన శాస్త్రాలు, జీవ శాస్త్రంలోని కిరణరేఖ చిత్రాలు, వ్యామోగామి, సివి రామన్,శశు జననం,మానవుని విసర్జక వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థల చిత్రాలు ముగ్గుల రూపంలో సృజనాత్మకంగా, ఆకర్షణీయంగా వేసిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు డాక్టర్ జెవిఆర్ రెక్స్ జే మాట్లాడుతూ... సైన్స్ అనేది మానవ జీవన పురోగతికి ఎంతో ఉపయోగపడిందని తెలియజేశారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో సైన్స్ ద్వారానే ప్రగతి సాధ్యమైందని,మూఢనమ్మకాలు మూఢ ఆచారాలను రూపుమాపాలన్నారు.ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని,శాస్త్రీయ ఆలోచనలు పరిశీలన శక్తిని పెంపొందించుకోవాలని భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ముగ్గులతో ఇంత చక్కటి ప్రదర్శన చేసిన విద్యార్థులను ఫాదర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎమ్ కుమారస్వామి, జీవశాస్త్ర ఉపాధ్యాయిని ఐ సునీత,ఇతర సైన్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం,పిఈటి కృష్ణ,విద్యార్థులు పాల్గొని ఈ రంగోలి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షునిగా పల్లె సమ్మయ్య




**మందమర్రి,మార్చి04(సూర్యరేఖ)** తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టిఎంహెచ్‌డీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా మందమర్రి పట్టణానికి చెందిన పల్లె సమ్మయ్యబాబును నియమించామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ,రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మాదిగలు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తూ వర్గీకరణ కోసం జరిగే పోరాటంలో ముందుంటూ అగ్ర భాగాన మాదిగజాతి విముక్తి కోసం ముందుండి పోరాడాలని వారన్నారు.పల్లె సమ్మయ్య బాబు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మాదిగ జాతి ఐక్యత కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడతానని జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తూ జాతి హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు.నాపై నమ్మకం ఉంచి నాకు ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చాకరిమెట్ల దేవస్థానం హుండీ లెక్కింపు..



**శివంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని చిన్న గొట్టిముక్కల గ్రామం శివారులో అడవిలో వెలిసిన సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో 5 నెలల హుండీ లెక్కింపు చేయగా రూ. 5,75,876/- లు వచ్చినది.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ,సదరు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ,ఈఓ శ్రీనివాస్, చిన్నగొట్టిముక్ల గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు,హరిసింగ్ నాయక్,నరహరి,భక్తులు, రాజ రాజేశ్వరి సేవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగినది.

## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్




**శివంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘా సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఇందులో భాగంగా ప్రజా పాలన పాటల నిరాజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి,బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది.అలాగే ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అక్క,మోత్కుపల్లి నర్సింలు, జేరిపోతుల పరుశురాములు,జయరాజన్న,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయకచర్యలకు అడుగడుగునా ఆటంకాలు

**మహబూబ్ నగర్ :** ఉబికివస్తున్న ఊట నీరు.. 5-10 మీటర్ల వరకు పేరుకుపోయిన బురద మట్టి.. టీబీఎం యంత్రాన్ని కట్ చేశాక, బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు లేకపోవడం.. బురదను బయటకు తరలించే కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు.. వెరసి నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదస్థలిలో సహాయకచర్యలకు అడుగడుగునా ఆటంకాలేర్పడుతున్నాయి. ప్రమాదం జరిగి 10 రోజులు అవుతున్నా.. గల్లంతైన 8 మంది జాడ తెలియడం లేదు. ఉపగ్రహ సెన్సర్‌తో ఐదు చోట్ల బురదలో మెత్తటి అవశేషాల జాడను గుర్తించినా.. అక్కడ తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. టీబీఎంను పూర్తిగా కట్‌చేసి, శకలాలను తొలగిస్తేనే.. టన్నెల్ చివరకు చేరుకునే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు బురద తొలగింపును వేగవంతం చేసేందుకు కన్వేయర్ బెల్ట్ మరమ్మతులకు 8మంది సింగరేణి ఇంజనీర్లు, ఫిట్టర్లు అహరహం శ్రమిస్తున్నారు.

# మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్





**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,లు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లతో కలిసి మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా మీర్ పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వెనకాల పెండింగ్ లో ఉన్న బాక్స్ డ్రైన్ వర్క్ ను వారి దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించి సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఈ బాక్స్ డ్రెయిన్ వర్క్ ను రానున్న వర్షాకాలంలోపు పూర్తి చేసినట్లయితే కాలనీవాసులకు ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందని తెలిపారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్,ఈఈ నాగేందర్,డీ.ఈ. బాలకృష్ణ, ఏ.ఈ.లింగారవు, స్థానిక నాయకులు చారి, బాలయ్య గౌడ్,పూస రమేష్,నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో నిర్మిస్తున్న వంతెన పనులను కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** నాచారం బాబానగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం ఆవరణలోని నాచారం పెద్ద నాలాపై రూ.94 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్,అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు లైన్ తొలగించాల్సిందిగా జలమండలి అధికారులకు తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జియంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.నాగేందర్,డి.ఈ.బాలకృష్ణ,ఏఈ. కీర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, జలమండలి మేనేజర్ సిరాజ్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు





## సీపీ సుధీర్ బాబు

## అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా మహిళలు..

**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల రాచకొండ పోలీసు మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమీషనర్ సుధీర్ బాబు హాజరై మాట్లాడుతూ..మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని,వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ,వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు.మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా,పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారత ఉపఖండంలో ఉన్న గొప్ప విషయం అని,మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక,బంగ్లాదేశ్, పాకిస్తాన్ లో కూడా స్త్రీలు అధ్యక్ష,ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని,మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు.పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని,రాచకొండ పోలీసు కమిషనరేట్ లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్ధవంతంగా పని చేయడం పట్ల కమీషనర్ హర్షం వ్యక్తం చేశారు.రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్ఓటీ,ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని,గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు.మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ,మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని,మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు.రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ,డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర,డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్,డీసీపీ అడ్మిన్ ఇందిర,డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి,డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్,డిసిపి ట్రాఫిక్ -1 మల్లారెడ్డి,డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు,డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి(చిటల్ ) జన్మదినం సందర్భంగా మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షులు సుశాంత్ గౌడ్,మాజీ సికింద్రాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కిషోర్ యాదవ్,నాచారం డివిజన్ అధ్యక్షులు జయంత్, శివ, రాజు,నాని,చోట యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేత..

**ఉద్యమ నాయకులు కొంతం యాదిరెడ్డి బృందం**



**తుర్కయంజాల్,మార్చి 04(సూర్యరేఖ)** ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమ బాటలోనే ప్రయాణం చేస్తూ నాటి నుండి నేటి వరకు వీరోచితంగా పోరాడిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన నివాసంలో టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారుల బృందం మర్యాదపూర్వ కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీని స్పందించి, రంగారెడ్డి జిల్లా,కలెక్టర్ నారాయణ రెడ్డికి లేఖ రాసి పంపారు.తెలంగాణ ఉద్యమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎంతోమంది నాయకులు వెన్నుదన్నుగా నిలిచి,తమ ఆస్తులను సైతం పోగొట్టుకున్నరని, అలాంటివారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని,ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చినట్టు టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డబ్బికార్ శ్రీనివాస్,బోసుపల్లి వీరేశ్‌కుమార్,నారాయణరెడ్డి, నక్క జంగయ్యగౌడ్,దుగ్గాని శ్యామల,మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్.. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి 04(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా,ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను.మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది. పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి..ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి.మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గంలోని సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు అయినా తన దృష్టికి తీసుకువస్తే సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు.

# రాంపూర్ లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**నిజాంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతులలో విద్యాబోధన అందించారు.వీరిలో ప్రధానోపాధ్యాయులుగా మదీహ,డిఈవోగా రామ్ చరణ్,ఎంఈఓగా శశి కుమార్, ఉపాధ్యాయులుగా నాహేద, రాణా,సాదిక్ నరేందర్,రోహిత్ అరవింద్, రహీమ్,అజయ్,జిశాన్,లు ఉన్నారు. విద్యార్థులందరూ చాలా చక్కగా క్రమశిక్షణతో సమయపాలన పాటించి తమ విధులను నిర్వర్తించారు. తరగతి గదిలో పాఠాలు వినే తాము ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడం వల్ల తమకు కలిగిన అనుభూతి మరువ లేనిదని విద్యార్థులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రోజు టీచర్లు పాఠాలు చెబితే విద్యార్థుల అల్లరి వల్ల కలిగే అసౌకర్యాన్ని ఈ సందర్భంగా తాము ప్రత్యక్షంగా తెలుసుకున్నామన్నారు.భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామన్నారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు



సల్లారపు పద్మా రెడ్డి,బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్ శ్రీమతి సుకన్య,నరేష్ చంద్రకాంత్,కుమారస్వామి షాదుల్లా,పాల్గొన్నారు.

# నాబార్డ్ అధర్యంలో ఘనంగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'..







**మహబూబ్ నగర్,మార్చి 04** పెద్దమందడి మండలం మోజర్లలోని ఉద్యాన కళాశాల వేదికగా నాబార్డ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాబార్డ్ మహబూబ్ నగర్ క్లస్టర్ డిడిఎం మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. మహిళలు ఆర్థికంగా ఎదగడం చాలా ముఖ్యమని తెలిపారు. నాబార్డ్ మహిళలకు అందిస్తున్న అనేక పథకాల గురించి వివరించారు.గ్రామీణ,వ్యవసాయ ఆర్థిక బలోపేతంతో గ్రామాలు గొప్పగా ఎదుగుతాయని అని చెప్పారు. అనంతరం మోజెర్ల కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్. పిడిగాం సైదయ్య మాట్లాడుతూ...మహిళలు తల్చుకుంటే ఏదైనా సాధించగలరని,మహిళలు అన్ని రంగాల్లో అదించే శక్తి వారికి సొంతమని కొనియాడారు. వ్యవసాయ రంగంలో విత్తనం పొలంలో విత్తనం దగ్గర నుంచి మార్కెట్లో అమ్మే వరకు మహిళల పాత్ర కీలకమైనదని చెప్పారు. వ్యవసాయంలో రోజు రోజుకు మహిళల ప్రాధాన్యత పెరగడం ఆహ్వానించదగ్గ పరిణామాన్ని తెలిపారు. దీంతో త్వరలోనే వ్యవసాయ, ఉద్యాన రంగాలు లాభసాటిగా మారతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ మహిళా రైతులు,ఉత్తమ స్వయంసహాయక బృందాల మహిళలు, విద్యార్థులు, ప్రొఫెసర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిఆర్డిఓ అడిషనల్ డైరెక్టర్ భాస్కర్,వనపర్తి లీడ్ డిస్టిక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే,కాలేజ్ ఉమెన్ సెల్ ప్రొటెక్షన్ ఇన్చార్జి డాక్టర్ ఆర్.పూర్ణిమా మిశ్రా,డాక్టర్ విద్య,డాక్టర్ గౌతమి,నవ్య శ్వేత, విద్యార్థినిలు,స్వయం సహాయక బృందాల మహిళలు, మహిళ రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీకి జాతర..

## ఏడుపాయల ఉత్సవాల ఆదాయం యాభై మూడు లక్షలు.. ఆర్టీసీ అధికారులను ప్రశంసిస్తున్న జనాలు..

**మెదక్,మర్చి 04(సూర్యరేఖ)** ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు.3 రోజుల పాటు తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ సేవలందించింది. మెదక్ రీజియన్ పరిధిలోని మెదక్, నర్సాపూర్, నారాయణఖేడ్,సంగారెడ్డి,జహీరాబాద్ డిపోల నుంచి జాతరకు 400 ప్రత్యేక బస్సులను వివిధ మార్గాల్లో నడిపించారు.1514 ట్రిప్పులతో 84,284 కిలోమీటర్లు నడిపారు.దీంతో ఆర్టీసీకి రూ.53,13,200 ఆదాయం సమకూరుంది.మూడు రోజుల పాటు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేశారు.

**ఉచిత బస్సు సేవలు..**

ఆర్టీసీ ఉచిత సేవలు కూడా అందించింది.జేబీఎస్, బాలానగర్,నర్సాపూర్,జహీరాబాద్,సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట,పటాన్‌చెరు,శంకరపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఏడుపాయలకు నడిపే జాతర ప్రత్యేక బస్సులు కొల్చారం మండల పరిధి పోతన్ శెట్టిపల్లి చౌరస్తా సమీపంలో తాత్కాలిక బస్టాండు వరకు వచ్చాయి.భక్తులు టేకుల గడ్డ వద్ద దిగి ఆలయానికి చేరుకోవడానికి పడే ఇబ్బందులను గమనించిన




ఆలయ అధికారులు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. ఇందుకోసం 10 బస్సులను నడిపారు.మొత్తం 610 ట్రిప్పులు నడిపి,42,700 మంది భక్తులను తరలించాయి.వీటి నిర్వహణను 6 మంది అధికారులు పర్యవేక్షించారు.11 మంది డ్రైవర్లు ఈ ఉచిత సేవలో నిమగ్నమయ్యారని మెదక్ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు.అమ్మవారి సన్నిధి వరకు ఉచితంగా బస్సుల్లో చేరవేయడంపై ప్రజలు ఆర్టీసీ అధికారులను ప్రశంసిస్తున్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..




**నిజాంపేట,మార్చి04(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో స్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకై రూ 30 లక్షల నిధులు మంజూరు చేయడంతో రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో గ్రామ ప్రజల సమస్యని పరిష్కరించి సీసీ రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగరాజు,భాస్కర్, కిషన్, స్వామి, సూర్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు..

**మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**



**కొల్చారం,మార్చి 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చందాయిపేటలో రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మెదక్ జిల్లా విద్యార్థిని,విద్యార్థులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని,మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని,అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు,మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.

## ఇంజనీర్ గిరిని సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎంఏ జలీల్ పాషా





**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్,రిటైర్డ్ డిఈ ఇంజనీర్ గిరిని మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఎ జలీల్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో ఎనలేని పోరాటం చేశారని,ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనాధాశ్రమాలకు అనాధలకు స్వచ్ఛంద సంస్థలకు అనేక సేవలందించడంతోపాటు ఆర్థిక సాయం అందజేసిన ఇంజనీర్ గిరిని మంగళవారం సన్మానించినట్లు చెప్పారు. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు,స్ట్రీట్ వండర్ లకు అండగా నిలిచి వారికి అధికారులు ఉండి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చెంచులు, మల్లేష్,రబ్బాని,తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి





## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్,మార్చి 04 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.చిల్కానగర్ డివిజన్లోని పలు బస్తీల్లో కాలనీలో సిసి రోడ్లు,స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ లకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.డివిజన్లోని కుమ్మరి కుంట, న్యూరామ్ నగర్,సాయిరాంనగర్,బీరప్పగడ్డ,శ్రీనగర్ కాలనీ,స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని,చిలుక నగర్ మర్రిచెట్టు ప్రాంతంలో న్యూ రాంనగర్ బిబ్లాక్ లో, హనుమాన్ టెంపుల్ పక్క వీధిలో మరల మైసమ్మ టెంపుల్ వద్ద,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పక్కన,నాగదేవత ఆలయం వద్ద మల్లికార్జున్ నగర్,రాఘవేందర్ నగర్ కాలనీ,బీరప్ప గడ్డలు,శ్రీనగర్ కాలనీ,సాయిరాంనగర్ కాలనీలో నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.కమ్యూనిటీ హాల్ కొరకు అజ్మత్ నగర్,మాల సంక్షేమ సంఘం, మల్లికార్జుననగర్, చిల్కానగర్ కుమ్మరి సంఘం,న్యూరామ్ నగర్ కాలనీ,చిల్కానగర్ గుట్ట పైన తదితర ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లో నాలుగు ప్రాంతాలలో నాలుగు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు, పార్కులు అభివృద్ధికి బాలాజీ ఎంక్లేవ్ పార్కు, రాఘవేంద్రనగర్ కాలనీ పార్కుతో పాటు సీనియర్ సిటిజన్లో కొరకు,పిల్లల కొరకు ఆట పరికరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. వివరించిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ ని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా నియమాలు పాటించండి






**బెల్లంపల్లి ఎసిపి రవికుమార్**

**మందమర్రి,మార్చి 04(సూర్యరేఖ)** రహదారిపై ప్రయాణించే టప్పుడు ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, అజాగ్రత్తగా వాహనాన్ని నడపడం వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.54వ జాతీయ భద్రతా వారోత్సవాలు 2025 ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారి టోల్ గేట్ ఆవరణలో పర్యావరణం కార్యాలయ భద్రత,సురక్షిత ఆరోగ్యం, ట్రాఫిక్ నియమాలు మానవ ఆరోగ్య విషయాలతో అన్ని రకాల భద్రత నిబంధనల పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాతీయ రహదారి అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ హాజరై మాట్లాడుతూ... అజాగ్రత్త అలసత్వం నిర్లక్ష్య వైఖరి తదితర అవాంఛనీయ చర్యలు సాధారణంగా ప్రమాదాలకు హేతువు అవుతున్నాయని అన్నారు.54 వ జాతీయ భద్రత వారోత్సవాలలో బాగంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహనను పెంచడానికి, ప్రమాదాలను నివారించేందుకు 1971లో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవాన్ని మనం జరుపు కుంటున్నామని అన్నారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికి గత సంవత్సరం బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో గల జాతీయ రహదారి 363 పై రోడ్డు ప్రమాదాల ద్వారా 54 మంది మరణించడం బాధాకరమని అన్నారు.రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు.వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని, సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై ఎస్ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సునీల్ జాతీయ రహదారి సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన..




## ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్..

**కొల్చారం,మార్చి 04 (సూర్యరేఖ)** సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కూల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు.ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరాపై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు. ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని,దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కొల్చారం,మార్చి 04 (సూర్యరేఖ)** హైదరాబాద్ లో మినిస్టర్ కోటర్స్ లో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహని తాజా మాజీ చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజాగౌడ్,బుడ్డ భాగ్యరాజ్,లు మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సన్మానించారు.మంత్రి కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గాభవాని మాత బోనాలు..



**అందోల్,మార్చి 04 (సూర్యరేఖ)** రాయికోడు మండలం నల్లంపల్లి గ్రామంలో ప్రతి సంవత్సర ఆషాడమాసం పురస్కరించుకొని దుర్గాభవాని మాత బోనాలు గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి కులమతాలకు అతీతంగా ఆడపడుచులు నెత్తిపై బోనం ఎత్తుకొని శివశక్తుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో గ్రామంలోని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు బోనాలు సమర్పించడం జరుగుతుంది. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామంలోని పాడిపంటలు బాగా పాడిపంటలు బాగా పండి పిల్ల పాపలతో సుఖసంతోషాలతో గ్రామ ప్రజలు అందరూ అన్నదమ్ముల వల్లే కలిసిమెలిసి ఉండాలని, ఆ దుర్గమ్మ తల్లిని గ్రామ ప్రజలందరూ వేడుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పెద్దలు యువకులు,భారీగా పాల్గొని ఘనంగా బోనాల జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టులు..




**నిజాంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** మండల అంగన్వాడీ టీచర్లను మంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం పెంచాలని ధర్నాకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న వేతనాలే వస్తున్నాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన అంగన్వాడీ టీచర్లకు18 వేల వేతనాన్ని పెంచుతామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నారు.అంగన్వాడీలో చాలీ చాలని సరుకులను అందిస్తున్నారని మా బాధలను ప్రభుత్వానికి విన్నవించుకుందామంటే పట్టించుకునే వారే లేరన్నారు.సెంటర్లలో చాలీ చాలని సరుకులు కూడా సమయానికి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణశ్రీ,రేణుక, దుర్గేశ్వరి,మణెమ్మ,సుధా,సునీత, వీణ,రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..



**పెద్దపల్లి బ్యూరో,మార్చి 04 (సూర్యరేఖ)**పెద్దపల్లి జిల్లాలో ఈనెల 5వ తేదీ బుధవారం నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894,ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా,త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం,టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ,4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి,ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం చేసిండ్లు..






**చెక్‌డ్యాం వేస్తున్న మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలే..**
**గోదావరి..మానేరు నీళ్లను ఆపాలనే ఏనాడు ఆలోచన చేయలే..**
**ఒక పని చేయకుండా 15 నెలల కాలాన్ని వృధా చేసిండ్లు..**
**ఓట్ల కోసం కాకుండా ప్రజానీకం కోసమే పని చేసినం**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని,పెద్దపల్లి బ్యూరో,మార్చి 04(సూర్యరేఖ)** ముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని,ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై మంథని ఎమ్మెల్యే రాద్ధాంతం చేశారన్నారు.చెక్ డ్యాంలు వేస్తు అని అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని,సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు.అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్భజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయని ఆయన తెలిపారు. అడవిసోమన్‌పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు.అనేక ఏండ్లు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన ఎమ్మెల్యే కుటుంబం ఏనాడు ఈ ప్రాంత ప్రజల గురించి ఆలోచన చేయలేదని, గోదావరి, మానేరు నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్నా కనీసం కాలు అడ్డం పెట్టి ఆపాలని, సాగు,తాగునీరు అందించాలని చూడలేదన్నారు. ఈనాడు చెక్‌డ్యాంతో ఎంతో మంది ఉపాధి పొందుతుండగా భూగర్జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని,ఈ ప్రయోజనాలపై మంత్రి ఏమనిసమాధానం చెప్తాడని ఆయన ప్రశ్నించారు.దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మనల్ని చీకట్లోనే ఉంచాలని చూసిందే తప్ప ఏనాడు వెలుగులు అందించాలనే ఆలోచన చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని,ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని,15నెలల కాలాన్ని వృధా చేశారని ఆయన అన్నారు. అడవిసోమన్‌పల్లి అనాదిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ వస్తున్నా కేసీఆర్ నాయకత్వంలో ఓట్ల కోసం, కులాలు,పార్టీలు చూడకుండా ప్రజల కోసమే పని చేయాలని ఆలోచనతో ఇక్కడ చెక్‌డ్యాం నిర్మించామన్నారు.ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని,ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఈ నియోజకవర్గంలో అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

## అంబులెన్సులో ప్రసవం డ్రైవర్ ని అభినందించిన లక్ష్మీ కుటుంబం..



**అందోల్,మార్చి 04 (సూర్యరేఖ)** రామతీర్థం గ్రామానికి చెందిన లక్ష్మి పురిటినొప్పులతో బాధపడుతూ నారాయణఖేడ్ ప్రభుత్వహాస్పిటల్ తీసుకెళుతుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో ప్రసవం అయింది.పండంటి ఆడ శిశువు జన్మించింది.ఈఎంటి విజయ్ కుమార్,డాక్టర్ సహాయంతో ప్రసవం చేయడం జరిగింది.తల్లి బిడ్డలను న్యాల్కల్ ప్రభుత్వ హాస్పిటల్ లో అడ్మిట్ చేసారు.పైలట్ యాదుల్ కు లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆల్ ది బెస్ట్ చెప్పిన పరంజ్యోతి



**చేగుంట,మార్చి 04 (సూర్యరేఖ)**ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా మెదక్ జిల్లా చేగుంట మండలంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని,విద్యార్థులకు మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రముఖ సంఘ సేవకులు,కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అయిత పరంజ్యోతి ఆకాంక్షించారు.మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని పరంజ్యోతి అన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్లికి బియ్యం అందజేత..



**చేగుంట,మార్చి 04 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి మణెమ్మ - యాదగిరిల కూతురు సౌజన్య వివాహం కోసం ప్రముఖ సంఘ సేవకులు వాస వి క్లబ్ జాన్ చైర్మన్ అయిత పరం జ్యోతి 50 కిలోల బియ్యం,చీర అందజేశారు.ఈ కార్యక్రమంలో అయిత సంధ్యారాణి పరంజ్యోతి,సొసైటీ డైరెక్టర్ రఘురాములు,రేఖంధర్ బాబురావు,మాజీ వార్డు మెంబర్ కట్టా శ్రీనివాస్,అయిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా సాయి భోజన్..






**గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం..**
**బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం..**
**బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ..**

**బెల్లంపల్లి,మార్చి 04 (సూర్యరేఖ)** బెల్లంపల్లి జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా అప్రమత్తత మన ధ్యేయం సురక్షితమైన సమాజం మన లక్ష్యంతో భద్రత కల్పిస్తారని స్మరిస్తూ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ గుప్తదాత సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది,సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ,బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య,త్రయాక్షర్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ సేవకులు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్,ఆర్.ఎం.పి డాక్టర్ పేరం రమేష్,ఆరెల్లి కుమార్,పోతరాజుల తిరుపతి,ఎండి యూసఫ్,ఎస్.డి.జిలాని,ఎస్.డి షహీన్,కాడపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం,సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం..

**అన్ని సమస్యల పరిష్కారానికి అన్ని విధాలాకృషి చేస్తాం..**
**బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,మార్చి 04** బీఆర్ఎస్ పార్టీ తరపున మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు,కార్యకర్తలు గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ ప్రజల తరపున పూర్తి మద్దతు లభిస్తుందని వారు తెలిపారు.ఈ మేరకు పుప్పాలగూడ పరిధిలోని పెంటయ్యనగర్ 1,2 ప్రాంతాలలోని ఇరుకుగా ఉన్న వీధి వీధికి తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.అందులో భాగంగా అసంపూర్తిగా ఉన్న చిన్న పాటి రహదారులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేని,కుప్పతొట్టిగా కుప్పలు కుప్పలుగా చెత్తాచెదరం పడి ఉండి దోమల బెడదతో తీవ్ర ఇబ్బందిగా ఉందనీ,మంచి నీటి సరఫరా కూడా సరిగా లెనందువల్ల ఇక్కట్ల పాలౌతున్నామని స్థానిక ప్రజలు తమ బాధలను ఏకరువు పెట్టినట్లు తెలిపారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికంగా ఉన్న హొటల్ కు సంబంధించిన చిమ్నీల ద్వారా వచ్చే వేడి ఆవిరి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని,అనుమతి లేకుండా వంట గ్యాస్ సిలిండర్ల మార్పిడి పెద్ద ఎత్తున చురుకుగా సాగుతుందన్న విషయం గమనించారు.అగ్నిమాపక వాహనం కూడా వెళ్ళలేని ఆ ఇరుకు సందుల్లో గ్యాస్ మార్పిడి వల్ల అనుకోని ప్రమాదం జరిగితే అక్కడ నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న సంగతి గమనించి ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,గోరుకంటి విఠల్,ఉపేందర్నాధ్ రెడ్డి,సంఘం శ్రీకాంత్,కీర్తిలతగౌడ్,మాల్యాద్రి నాయుడు,బండమీది మల్లేష్,కిరణ్ యాలాల,కృష్ణ రాజీ,సుమనళిని,భాను చందర్,కందాట ప్రవీణ్,రమణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణి ఉన్నత పాఠశాల 50వ వార్షికోత్సవం..






**సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించడం అదృష్టంగా భావించాలి..**

**ఏరియా జీఎం,సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ..**

**మందమర్రి,మార్చి 04(సూర్యరేఖ)** పట్టణ పరిసర ప్రాంత విద్యార్థులకు 50 సంవత్సరాల పాటు విద్యా సేవలందిస్తూ, 50వేల పైచిలుకు విద్యార్థులను వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో నిలిచేలా చేసిన సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించడం అదృష్టంగా భావించాలని, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాసులు తెలిపారు.50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 50వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాసులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సింగరేణిలో విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్న ఉద్యోగులు కార్మికులు పరిసర ప్రాంతాల ప్రజల పిల్లల ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సఫలం అవుతుందని,భావించి సింగరేణి ఆధ్వర్యంలో విద్యాలయాలు ఆసుపత్రులు నిర్మించారని తెలిపారు.మందమర్రి ఏరియాలో సింగరేణి కార్మికుల పరిసర ప్రాంతాల ప్రజల పిల్లల ఉజ్వల భవిష్యత్తు చదువుతోనే సాధ్యమవుతుందని,వారి విద్య వికాసం కోసం సింగరేణి ఉన్నత పాఠశాలను 1975 సంవత్సరంలో సింగరేణి సిఎండి బి.ఎన్.రామన్ ప్రారంభించారని తెలిపారు. మందమర్రిలో సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 వేల మంది విద్యార్థులకు పైగా విద్య బోధన అందించి దేశ విదేశాలలో ఉన్నత స్థాయి ఉద్యోగులు, వ్యాపారవేత్తలుగా ఎదిగి సింగరేణి కీర్తిని ఖండాంతరాలు దాటించారని కొనియాడారు. కార్పొరేట్ స్థాయి హంగులు సౌకర్యాలతో తీర్చిదిద్దడానికి సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ సంసిద్ధంగా ఉన్నారని,విద్యార్థుల విద్యాభ్యాసానికి పూర్తి సౌకర్యాలు యాజమాన్యం కల్పిస్తుందని తెలిపారు. ప్రముఖ భారత రాజకీయ శాస్త్రవేత్త,విశ్లేషకుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్ నాగేశ్వరరావు విద్యాభ్యాసం సింగరేణి పాఠశాలలో మొదలైందని గుర్తు చేశారు.పది ఎకరాల విశాల స్థలంలో, క్రీడా మైదానం,ఆహ్లాదకరమైన విద్యాలయం, విద్యార్థుల కోసం ఉచిత యూనిఫాం,పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాలు అందిస్తున్నారని, కార్పొరేట్ స్థాయి విద్యలతో సమానంగా సైన్స్ ల్యాబ్ డిజిటల్ ల్యాబ్ గ్రంథాలయం,ఆర్ ఓ వాటర్ ప్లాంట్ సౌకర్యాలు కలిగి ఉన్న ఏకైక విద్యాలయమని చెప్పారు.35 మంది నిష్ణాతులైన బోధన బోధనేతర సిబ్బందితో విద్యను అందిస్తూ 2023-24 సంవత్సరానికి 96 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల 2024-25 సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్బంధం లేని విద్యతో పాటు క్రీడలు,సైన్స్ ప్రయోగాలు,స్కౌట్స్ అండ్ గైడ్స్,కళల పట్ల అబిరుచి కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహక శిక్షణలో అందిస్తున్నారని పేర్కొన్నారు.50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను సింగరేణి ఆధ్వర్యంలో జూన్ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేవా అధ్యక్షురాలు సరూప రాణి,ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోనిష్ గౌడకు బంగారు అవార్డు..







**రాజేంద్రనగర్,మార్చి 04** నార్మ్ లో రెండవ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ - అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థి మనీష్ గౌడకు రూరల్ మార్కెటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి బంగారు అవార్డును గెలుచుకున్నాడు. ఆయన శ్రీరామ్ లిమిటెడ్‌లో నిర్వహించిన"డ్రిప్ ఇరిగేషన్ మార్కెట్‌లో స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులపై మార్కెట్ సర్వే" అనే ప్రాజెక్టుకు గాను ఈ అవార్డు వరించింది.గ్రామీణ మార్కెటింగ్,వ్యవసాయ వ్యాపార రంగంలో అత్యుత్తమ ప్రాజెక్టులను సత్కరించడానికి ఆర్ఎంఏఐ ఇటీవల హైదరాబాద్‌లో ఈ ఫ్లేమ్ స్టూడెంట్ అవార్డులను నిర్వహించింది.ఈ అవార్డులో భాగంగా మనీష్ రూ.50 వేల నగదు అవార్డును కూడా అందుకున్నారు.ఈ ప్రాజెక్టును అవార్డు స్క్రీనింగ్ కమిటీ మూల్యాంకనం చేసింది.ఇందులో పరిశ్రమలోని ప్రముఖ వ్యక్తులు - భారతదేశంలో గ్రామీణ మార్కెటింగ్ పితామహుడిగా పిలువబడే ఆర్ఎంఏఐ అండ్ మార్ట్ గ్లోబల్ వ్యవస్థాపకుడు ప్రదీప్ కశ్యప్,ఐటీసీ లిమిటెడ్ అగ్రి అండ్ ఐటీ వ్యాపారాల గ్రూప్ హెడ్ శివకుమార్, సీడ్‌వర్క్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈఓ డాక్టర్ వెంకట్రామ్ వసంతవాడ,మార్ట్ గ్లోబల్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ సీఈఓ శ్రీ పంకజ్ మిశ్రా, కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ అగ్రిబిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ శ్రీకాంత్ గంగిశెట్టి,జేకే లక్ష్మి సిమెంట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) రాజన్ వర్మ,ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ డివిజన్ జనరల్ మేనేజర్ నిశాంత్ సిన్హా,ఇన్‌సైట్ ఔట్రీచ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు అండ్ ఎండీ శ్రీ ఖుర్రామ్ అస్కారి,ఆర్ఎంఏఐ వీపీ ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదిక గ్రామీణ మార్కెటింగ్ వ్యూహాలలో ఆవిష్కరణ,శ్రేష్ఠతను గుర్తించడానికి పరిశ్రమ నాయకులు, విద్యావేత్తలు,విధాన రూపకర్తలను ఒకచోట చేర్చుతుంది. డాక్టర్ గోపాల్ లాల్, జేడీ వివేక్ పూర్వర్, సీఏఓ,పీజీడీఎం-ఏబీఎం అకాడమిక్ కోఆర్డినేటర్లు డాక్టర్ శివరమణే,డాక్టర్ పిసి మీనా,డాక్టర్ గణేష్ కుమార్,నార్మ్ అధ్యాపకులు, సిబ్బందితో పాటు మోనిష్‌ను అభినందించారు.

# ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి తహసిల్దార్ రజిని కుమారి..

**రామయంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** రామాయంపేట మండల వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ,నియమాలు 2021 జీవో నెంబర్ 40 నిబంధనల ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థలలో కొన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడానికి, నివారించడానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలో మరి సంస్థలలో తాగునీటి వినియోగం కోసం స్టెయిన్‌లెస్ స్టీల్ గ్లాస్ బాటిళ్లను ఉపయోగించమని సూచించబడిందని మండల తహసిల్దార్ రజనీకుమారి తెలిపారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి కొన్ని సూచనలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను అమలు చేసి నిషేధించారని పేర్కొన్నారు. అదేవిధంగా తాగునీటి కోసం స్టెయిన్‌లెస్ స్టీల్,గ్లాస్ బాటిళ్లను ఉపయోగించే వ్యవస్థను ప్రోత్సహించారని తెలిపారు.ఈ బాటిళ్లను ఉపయోగించడం వల్ల అమలు విజయవంతమైందని వ్యక్తిగత సంస్థలకు చాలా ప్రయోజనకరంగా ఉందని కనుగొనబడిందని తెలిపారు. అందుకే జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు అమలు చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.డివిజనల్ మండల స్థాయి,గ్రామీణ స్థాయిలో మున్సిపాలిటీతో పాటు అన్ని విద్యా సంస్థలలో తాగునీటి కోసం స్టెయిన్‌లెస్ స్టీల్ మరి గాజు బాటిళ్లను ఉపయోగించాలని వెల్లడించారు.కాబట్టి అధికారులు ప్రజలు ఉన్నతాధికారుల ఆదేశాలు తప్పకుండా పాటించాలని సూచించారు.



## ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్- మెదక్ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య




**రాజేంద్రనగర్,మార్చి 04** ఉమ్మడి కరీంనగర్- నిజామాబాద్ - ఆదిలాబాద్- మెదక్ జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందడం సంతోషంగా ఉందని ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ వై శ్రీధర్ అన్నారు.మల్క కొమురయ్య గెలిచిన సందర్భంగా రాజేంద్రనగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో కార్యకర్తలు రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మక్తల్ అసెంబ్లీ ఇంచార్జి బొక్కబాల్ రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానందం,కోరని క్రాంతి,పులిమామిడి రవీందర్,డాక్టర్ రామ,భాస్కర్ యాదవ్,వేణుగోపాల్,రాజు,శత్రజ్ఞ,ప్రకాష్ నాయక్, యాదగిరి,వేముల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు ప్రిన్సిపాల్ మల్లేశం..




**రామయంపేట,మార్చి 04 (సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేశం మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... జూనియర్ కళాశాలలో 215 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలకు సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందుకోసం కళాశాల విద్యార్థులు పరీక్షల సమయానికి గంట ముందు హాజరు కావలసి ఉంటుందని పేర్కొన్నారు.ఈ పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీసీ కెమెరాల నిఘా నీడలో పకడ్బందీగా చర్యలు తీసుకొని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై తాపీ మేస్త్రీలకు శిక్షణ..



**రామయంపేట,మార్చి 04 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న న్యాక్ కార్యాలయం ఇన్చార్జి రామకృష్ణ చారి,డేమాన్ స్టేటర్ ఐలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 30 మంది తాపీ మేస్త్రీలతో శిక్షణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ శిక్షణ ఈ నెల 3 నుండి 8 శనివారం వరకు ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణంపై 6 రోజుల పాటు వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.తాపీ మేస్త్రీలకు ఈ శిక్షణ కాలంలో భోజన వసతులు కల్పించినట్లు తెలిపారు.ఈ శిక్షణ అనంతరం తాపీ మేస్త్రీలకు ఉచితంగా సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో న్యాక్ సిబ్బంది తాపీ మేస్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాయంపేటలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు..



**రామాయంపేట,మార్చి 04 (సూర్యరేఖ)**మెదక్ ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్ -అదిలాబాద్ పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థి మల్క కొమురయ్య అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్, వివేకానంద,విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల పట్టణంలో ప్రధాన రహదారి గుండా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.తదనంతరం బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారిపై బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,సిద్ధ రాములు మండల బిజెపి అధ్యక్షులు నవీన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి,చింతల శేఖర్,కటికే కార్తీక్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మ్యాజికల్ ఎంటర్‌టైనర్‌గా 'టుక్ టుక్'

హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'టుక్ టుక్'. సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని . చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ '' పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ "టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ '' చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది' అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ '' థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది. అది చూసి అందరూ షాక్ అవుతారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను. నిహాల్ కోదాటి మాట్లాడుతూ '' ఈ సినిమా చాలా అందంగా డిజైన్ చేశాం. ఫస్ట్ హాఫ్ ముగ్గురు యువకుల ఎంటర్‌టైన్ ఉంటే సెకండాఫ్‌లో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది. సాధారణంగా పెద్ద సినిమాల్లో ఫాంటసీ అంశాలు ఉంటాయి. ఈ సినిమాలో ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. మార్చి 21న అందరూ థియేటర్‌లో ఎంటర్‌టైన్ అవ్వొచ్చు. టైమ్‌కు, మనీకి వాల్యూ ఇచ్చే సినిమా ఇది' అన్నారు.

# స్పెషల్ ట్రైనింగ్ దేనికో?



పుష్ప-2 సినిమా కోసం అల్లు అర్జున్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు గత డిసెంబరులో తెరపడింది. బన్నీ కష్టానికి ఆ సినిమా గొప్ప ఫలితాన్నే అందించింది. ఆ సినిమా థియేట్రికల్ రన్ ముగిసిన దగ్గర్నుంచి బన్నీ కొత్త సినిమా కబురు కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ ఆచితూచి సినిమాలు చేసే అల్లు హీరో కొత్త సినిమాను ఎంతకీ ప్రకటించడం లేదు. ఎప్పుడో ఓకే అయిందుకున్న త్రివిక్రమ్ సినిమా ఎందుకో ముందుకు కదలడం లేదు. ఈలోపు తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీతో సినిమా తెరపైకి వచ్చింది. కానీ అది కూడా వెంటనే పట్టాలెక్కడం సందేహంగానే కనిపిస్తోంది. బన్నీ ఏమో అసలు ఎవరికీ అందుబాటులో లేకుండా ఏదో ఫారిన్ టూర్ వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. తాజా కబురేంటంటే.. సోమవారమే బన్నీ సిటీలోకి అడుగు పెట్టాడట. మరి కొత్త సినిమా గురించి అప్‌డేట్ ఏంటి అని బన్నీ సన్నిహితుడైన బన్నీ వాసును చావా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ప్రెస్ మీట్లో విలేకరులు అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయాడు. బన్నీ ఒక స్పెషల్ ట్రైనింగ్ కోసం వేరే దేశానికి వెళ్లినట్లు బన్నీ వాసు వెల్లడించడం విశేషం. ఇది పర్సనల్ ట్రైనింగ్ అని చెప్పాడు వాసు. బన్నీ నటనకు సంబంధించి ఎప్పుడూ రీసెర్చ్ చేస్తూనే ఉంటాడని.. కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తుంటాడని.. ఇందులో భాగంగానే ట్రైనింగ్ కోసం ఫారిన్ వెళ్లాడని వాసు తెలిపాడు. మరి ఈ స్పెషల్ ట్రైనింగ్ మతలబు ఏంటో.. అది ఏదైనా పర్టికులర్ సినిమా కోసం తీసుకున్నాడా, లేక జనరల్ ట్రైనింగా అన్నది బన్నీ సన్నిహితులే చెప్పాలి. ఇక బన్నీ కొత్త సినిమా కబురు గురించి వాసు మాట్లాడుతూ.. దాని గురించి బన్నీ టీమే త్వరలో ప్రకటన చేస్తుందని చెప్పాడు. తాను కూడా బన్నీని ఇంకా కలవలేదని.. త్వరలో కలుస్తానని తెలిపాడు.

# ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా

నెట్‌ఫ్లిక్స్ నుంచి వచ్చిన సాక్రేడ్ గేమ్స్ వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ నటి కుబ్రా సైత్ తన వ్యక్తిగత జీవితంలో జరిగిన సంచలన విషయం గురించి మీడియాతో తాజాగా పంచుకుంది. తాను అండమాన్ ట్రిప్‌లో ఉన్నప్పుడు ఒక స్నేహితుడితో కలవడం వలన గర్భం దాల్చానని.. దీంతో ఒక్కసారిగా ఏం చేయాలో తోచలేదని అందుకే వెంటనే ఎవరికీ చెప్పకుండా.. ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నాను అంటూ నటి చెప్పుకోచ్చింది. అబార్షన్ చేయించుకోవడానికి వెళ్లినప్పుడు నేను చాలా బలహీనంగా ఉన్నాను. అప్పుడే అర్థం అయ్యింది. దీనిని నేను మోయలేను అని.. ఒకవేళ నేను అబార్షన్ చేయంచుకోపోతే బిడ్డతో జీవిస్తానని చెప్పే ధైర్యం కూడా నాకు లేదనిపించింది. అందుకే ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా వెళ్లి అబార్షన్ చేయించుకున్నా. అబార్షన్ అనంతరం నేను చాలా రీలిఫ్ అయ్యాను. ఏదో బరువు దిగినట్లు అనిపించింది. అయితే అబార్షన్ తర్వాత ఈ విషయాన్ని చాలా ఏండ్ల వరకు ఎవరితో పంచుకోలేదని తెలిపింది. ఇక ఈ విషయాలన్నింటిన తన బయోగ్రఫీ అయిన ఓపెన్ బుక్: నాట్ క్వైట్ ఎ మెమోయిర్" (2022) అనే పుస్తకంలో ప్రస్తవించింది కుబ్రా సైత్ సినిమా విషయాలకు వస్తే.. సాక్రేడ్ గేమ్స్ తర్వాత మళ్లీ కనిపించలేదు ఈ నటి. అయితే తాజాగా బాలీవుడ్ నుంచి వస్తున్న రామాయణ్‌లో ఈ భామ రావణుడి చెల్లి శూర్పణఖ పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది.

# సరికొత్తగా 'లవ్ స్టోరీ బిగిన్స్'

'చిన్నప్పటి నుంచి సినిమాలే లోకంగా పెరిగా. అవే నా జీవితంగా ఫిక్సయ్యా. నా జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశాన్ని జోడించి 'లవ్ స్టోరీ బిగిన్స్' పేరుతో రూపొందిస్తున్నాం. ఇది ప్రేమ కథా చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని కథానాయకుడు, నిర్మాత, దర్శకుడు మిథున్ చక్రవర్తి అన్నారు. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై మిథున్ సరసన వర్ష-శ్వేత నటిస్తున్నారు. వీరిపై చిత్రీకరించిన 'వస్తావా' అనే గీతాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కంచారు. అమర్‌గీత సంగీత సారధ్యంలో శివమణి రాసిన ఈ పాటను, భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మిథున్‌చక్రవర్తి మాట్లాడారు.



# గృహిణి నుంచి సీఎంగా ఎదిగిన మహిళ.. ఆసక్తికరంగా టీజర్!

ఓటీటీలో విశేష ప్రేక్షకాదారణ సొంతం చేసుకున్న వెబ్ సిరీస్ 'మహారాణి' బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషీ టైటిల్ పాత్రలో నటించిన ఈ సిరీస్ ఇప్పటికే మూడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడిందులో 'మహారాణి 4' రాబోతుంది. పునీత్ ప్రకాశ్ ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది. టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది. త్వరలోనే ప్రముఖ ఓటీటీ సోనీ లివ్ ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,